

# కాంతారావు బుల్లెట్‌లాంటోడు..



## పని చేసే ఎమ్మెల్యే దొరకడం పినపాక నియోజకవర్గ అదృష్టం

- నిధుల వేట కోసం విప్ రేగా కాంతారావు నిత్యం తిరుగుతారు
- మెడ వంకర పెట్టి కౌగులిలించుకుంటే అభివృద్ధి జరిగుతదా
- కాంగ్రెస్‌కి బ్యాటరీ ఛార్జింగే ఉండదు.. అది ఏనాడో తుప్పుపట్టింది
- పది స్థానాలు గెలిపించుకుని కేసీఆర్‌కి కనుకగా ఇవ్వాలి
- తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- సంక్షేమ పథకంలో దూసుకుపోతున్న తెలంగాణ
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- మణుగూరు మండల, పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం
- పాల్గొన్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు



**శామ్, సెప్టెంబర్09(కెరటం ప్రతినిధి)**

పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు బుల్లెట్‌లాంటోడని, పని చేసే ఎమ్మెల్యే దొరకడం పినపాక నియోజకవర్గ అదృష్టమని, నిధుల వేట కోసం విప్ రేగా కాంతారావు నిత్యం తిరుగుతారని, మెడ వంకర పెట్టి కౌగులిలించుకుంటే అభివృద్ధి జరగదని, కాంగ్రెస్‌కి బ్యాటరీ ఛార్జింగే ఉండదు.. అది ఏనాడో తుప్పుపట్టిందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో ఉన్న పది స్థానాలు గెలిపించుకుని కేసీఆర్‌కి కనుకగా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని కిన్నెర కళ్యాణ మండపం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో మణుగూరు మండల/పట్టణ బిఆర్ఎస్ పార్టీముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగాతెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. పినపాక ఎమ్మెల్యే బుల్లెట్ మాదిరి ఉన్నాడని, పని చేసే ఎమ్మెల్యే దొరకడం పినపాక నియోజకవర్గ అదృష్టమన్నారు. తన సమయం మొత్తం కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తాడని, తనకు వ్యక్తిగతంగా బాగా తెలుసని, సెక్రటేరియట్‌లో చూస్తూనే ఉంటానని తెలిపారు. ఆర్టీసి నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఎస్‌డిఎఫ్ నిధుల నుండి రూ.5 కోట్లు వెచ్చించడం మంచి విషయమన్నారు. ప్రజా రవాణా, ప్రజల అస్తి.. పౌర సేవల కోసం, మణుగూరు అభివృద్ధి కోసం రూ.25 కోట్లు కేటాయించడం వారికే సాధ్యమైందన్నారు. దండాలు పెట్టుకుంటు.. తల నిమురుకుంటు.. మెడ వంకర పేట్టి కౌగులిలించుకుంటే జరుగుతదా అభివృద్ధి అని ప్రశ్నించారు. నిధుల వేట కోసం



**(మొదటి పేజీ తరువాయి)**

విప్ రేగా కాంతారావు నిత్యం తిరుగుతారని, అలాంటి మంచి ఎమ్మెల్యే ఉండటం మీ అదృష్టమన్నారు. ఇలాంటి వాళ్ళను గెలిపించుకోవాలని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి బ్యాటరీ ఛార్జింగ్ ఏ ఉండదని, అది ఎప్పుడో తుప్పుపట్టిందని, మళ్ళీ పని చేయదని విమర్శించారు. కరోనా సమయంలో మీరేం చేశారని, మేం పనిచేశామని గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్తామని, బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు తమకు తోచిన రీతిలో పని చేశారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాదాపు 16వేల మందికి పోడు భూములు పట్టాలు సీఎం కేసీఆర్ ఇచ్చారని, కొన్ని ఏళ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ ఏం చేసింది. మీరేం చేశారు..? అని ప్రశ్నించారు. గోదావరి వరదలు వచ్చాయి.. ప్రజల ప్రాణాలు ఒక్క ప్రాణం అంటే ఒక్క ప్రాణం పోకుండా కంటికిరెప్పలా కాపాడుకున్నాం. గోదావరి అటువైపు నేను .. ఇటు వైపు రేగా కాంతారావు వరదల్లో పని చేశాం. మీరేం చేశారు..? ఇక్కడ నిద్రపోయారు చెప్పాలన్నారు. అలాంటి వాళ్ళను మనం గెలిపించుకోవాలా..? మనకు పని చేసే వారినే మనం గెలిపించుకోవాలని అని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఅర్ జిల్లా రైతాంగం కోసం, ప్రజల కోసం రూ.13వేల కోట్ల రూపాయల సీతారామ ప్రాజెక్ట్‌ను తీసుకొచ్చి లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్ట్ తెచ్చారు. మనం సీఎం కేసీఆర్‌కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5 సీట్లు, ఖమ్మం జిల్లాలోని 5 సీట్లు గెలిపించుకుని కేసీఅర్‌కి కనుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈసారి మనం మన పార్టీనీ గెలిపించుకోవాలని కోరారు.



ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ పథకంలో దూసుకుపోతున్నది అన్న రాష్ట్రంలో పారదర్శక పాలన సాగుతున్నదని దీంతో గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారం చేపట్టనున్నదని ఆయన అన్నారు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2023 జరిగే ఎన్నికలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అసెంబ్లీ సీట్లు గెలుస్తామన్నారు వేల కోట్ల రూపాయలతో జిల్లాలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు. పార్టీ క్యాడర్ ను సమర్థవంతంగా వినియోగించుకొని ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తామని అన్నారు దేశం ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ రైతుబంధు రైతు బీమా లాంటి అనేక సంక్షేపథకాలు నేరుగా అందుతున్నాయని అన్నారు.

## భారీ బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికిన విప్ రేగా..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో పలు శంకుస్థాపనల కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్‌కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలకడం జరిగింది. పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.












## అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఈవెంట్ 'కామధేను ఎస్టేట్స్ బీఎన్ఐ గోనాట్ - 2023' ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబర్09(కెరటం ప్రతినిధి)**

బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఈవెంట్ 'కామధేను ఎస్టేట్స్ బీఎన్ఐ గోనాట్ 2023' ను ముఖ్య అతిథి బీఎన్ఐ జాతీయ డైరెక్టర్ హేము సువర్ణ, గౌరవ అతిథి హరి కృష్ణ ఎక్స్‌పోర్ట్స్, డైమండ్ కింగ్ ఆఫ్ సూరత్ చైర్మన్ సావ్జీ ధోలాకియా హైదరాబాద్‌లోని హైటెక్స్ లో శనివారం ప్రారంభించారు. ఇది నాలుగో ఎడిషన్. రెండు రోజులు జరగనుంది. బీఎన్ఐ హైదరాబాద్ రీజియన్ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా, ఏరియా డైరెక్టర్ టీ సతీష్ కుమార్, కామధేను ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ హిమవంత్ వల్లభనేని పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్లో ప్రభావవంతమైన వ్యాపార దిగ్గజాలు, స్ఫూర్తిదాయకమైన వక్తలు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సెమినార్లో హరి కృష్ణ ఎక్స్‌పోర్ట్స్ చైర్మన్ సావ్జీ ధోలాకియా, బీఎన్ఐ ఇండియా జాతీయ డైరెక్టర్ హేము సువర్ణ, ఐడియల్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ ఆయుష్ బన్సాల్, బీఎన్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ ఈ సెమినార్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రొడక్ట్స్ ను లాంచ్ చేశారు. అత్యుత్తమ బీఎన్ఐ సభ్యులను ఘనంగా సత్కరించారు.

# తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని కాళోజి

- బతుకును ప్రజలకు అర్పించిన వైతాళికుడు
- తెలంగాణ మలిదశ ఉద్యమ నేత,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్
- జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం
- కాళోజి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళలు



**శామ్, సెప్టెంబర్09(కెరటం ప్రతినిధి)**

కాళోజి కవితా అక్షరమాల తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని అని తెలంగాణ మలిదశ ఉద్యమ నేత,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ అన్నారు. కాళోజీ నారాయణ రావు 109 వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుతున్న సందర్భంగా స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో కాళోజి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దిండిగాల మాట్లాడుతూ కాళోజి అక్షరం తెలంగాణ ప్రజలను చైతన్యపరిచిన తొలితరం తీరు మహా అద్భుతం, ఆనిర్వచనియం అని అన్నారు. రాజకీయ, సాంఘిక, చైతన్యాల సమాహారంగా కవితలు రాస్తూ ప్రజల హక్కులను అడిగిన ప్రజల మనిషి అని చెప్పారు. పుట్టుక , చావు కాకుండా బ్రతుకంతా తెలంగాణకి అర్పించిన వైతాళికుడని, నిజాం నిరంకుశ పాలన, ధమన నీతికి వ్యతిరేకంగా ఆయన కలం పదునెక్కిన తీరు నేటికీ సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉందని చెప్పారు. బహుభాషా కోవిదుడైన కాళోజి పలు భాషల్లోనూ తన కవితలను రాశారని చెప్పారు. స్వాతంత్ర సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడుగా ఆయన చేసిన సేవలకు 1992లో భారత ప్రభుత్వం దేశంలోనే రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్ ను అందించి సత్కరించిందని, కాకతీయ విశ్వవిద్యాల యం గౌరవ డాక్టరేట్ కూడా అందించిందని అన్నారు. ఆయన రాసిన అణా కథలు, నా భారత దేశ యాత్ర, నా గొడవ, జీవన గీత, తుది విజయం మనదే అనే రచనలు ఎంతో ప్రజాధరణ పొందాయని చెప్పారు. కాళోజీ పోరాట స్ఫూర్తిని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకొని అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మోరే భాస్కర్ రావు, పాల్వంచ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు గౌడ్, మహేందర్, జయరాం, గ్రంథ పాలకురాలు జి.మణి మృదుల, గ్రంథాలయ సిబ్బందితో పాటు విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు, అనుచరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# తిప్పనపల్లి గ్రామంలో డ్రైనేజీకి వినతి

- స్పందించిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు
- రూ.3 కోట్ల 52 లక్షలతో ఇరువైపులా డ్రైనేజీ మంజూరు
- కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కోఆప్షన్ సభ్యులు రసూల్



**శామ్, సెప్టెంబర్09(కెరటం ప్రతినిధి)**

తిప్పనపల్లి బస్టాండ్ నుండి ఆర్ అండ్ బి రోడ్డు పాతూరు మీదుగా జమల వాగు వరకు 3 కోట్ల 52 లక్షల రూపాయలతో ఇరువైపులా డ్రైనేజీ మంజూరు చేస్తానని అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. డ్రైయినేజీ నిర్మాణానికి హామీ ఇవ్వడం పట్ల తాటి సుబ్బన్నగూడెంలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే మెచ్చాను జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నేషనల్ హైవే రోడ్డు తిప్పనపల్లి బస్టాండ్ వద్ద నుండి పాతూరు మీదుగా జమలవాగు బ్రిడ్జి వరకు ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ మరియు విద్యుత్తు స్తంభాలు పూర్తిగా మార్చి నూతనంగా కల్వర్టుల నిర్మాణం కొరకు 3 కోట్ల 52 లక్షల రూపాయలు మంజూరు కొరకు హామీ ఇచ్చిన అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావుకు జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ మాట్లాడుతూ తిప్పనపల్లి గ్రామంలోని పాతూరు మీదుగా జమీల వాగు వరకు ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా డ్రైనేజీ మంజూరు చెయ్యాలని కోరగా వెంటనే స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి ఎస్టిమేషన్ వేయించి త్వరలోనే మంజూరు చేయిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారని, శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు హయాంలో జరిగిన అభివృద్ధి పనులు ఇంతవరకు ఏ శాసనసభ్యులు ఇంతటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిలో ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా నిలిచిన శాసనసభ్యులు మెచ్చా అడిగిన ఏ అభివృద్ధి పనిని కాదనకుండా ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలియజేస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో అవినీతి మచ్చ లేని మెచ్చా నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భుజస్కందాలపై ఉందని ఈ సందర్భంగా జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ అన్నారు.




## పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

- కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్
- మత పెద్దలందరితో పీస్ కమిటీ సమావేశం

**శామ్, సెప్టెంబర్09(కెరటం ప్రతినిధి)**

పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తెలిపారు. జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కొత్తగూడెం పట్టణంలోని మత పెద్దలందరితో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ వెల్లడించారు. కొత్తగూడెం పట్టణ, పరిసర ప్రాంతాలకు గణేష్ ఉత్సవ కమిటీలు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించి గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కులమతాలకు అతీతంగా పండుగలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పోలీసు వారు సూచించే నేమి నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని కోరారు.ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దల వద్ద నుండి సలహాలు,సూచనలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ పెద్దన్న కుమార్, వన్ టౌన్ సిఐ కరుణాకర్, టూ టౌన్ సిఐ రమేష్, 3 టౌన్ సిఐ మురళి, తదితరులు పాల్గొన్నారు.



## మేనిఫెస్టో కమిటీ సభ్యులుగా పోట్ల

**శామ్, సెప్టెంబర్09(కెరటం ప్రతినిధి)**



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులుగా మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ పోట్ల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు శనివారం కమిటీ సంబంధించిన సభ్యుల వివరాలను విడుదల చేసింది. రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రాధన్యత ఇస్తోంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులుగా 18మందిని నియమించగా, అందులో మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ పోట్ల నాగేశ్వరరావును, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌రావును కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులుగా నియమించిందని పలువురి కాంగ్రెస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులుగా పోట్ల నాగేశ్వరరావును నియమించడం పట్ల పలువురి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీకి, టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డికి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కకు మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ పోట్ల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ చిరంజీవులు..

# ప్రకృతి ప్రేమికులు..

- చిరుప్రాయం నుంచే సమాజహితానికి కృషి
- ప్రతి రోజూ మొక్కలు నాటుతూ పలువురికి ఆదర్శం
- చిన్నారుల కృషిని ప్రశంసించిన పలువురి ప్రముఖులు
- యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

శామ్, సెప్టెంబర్09(కెరటం ప్రతినిధి)

**వానలు వాపస్ రావాలే... వానరాలు వాపస్ పోవాలే.. అన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు మొక్కలు నాటే కార్యక్రమాలు అనేకం నిర్విరామంగా చేపడుతున్నాయి. కానీ కొందరి ప్రజానీకంలో మాత్రం మార్పు రావడం లేదు. మొక్కలు నాటి వాటి సంరక్షణ చేయడంలో విఫలమవుతూనే ఉన్నారు. కానీ ఈ చిన్నారులు మాత్రం ప్రతి రోజూ మొక్కలు నాటుతూ అందరిచేతా ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ ఇద్దరు చిరంజీవులకు ప్రకృతిపై ఉన్న మక్కువ అంతా ఇంతా కాదు. వారు మొక్కలు నాటడమే కాదు... ఎంతో మందికి మొక్కలు నాటాలని తెలియజేస్తూ.. వారి చేత కూడా నాటిస్తూ.. హరిత తెలంగాణ లక్ష్యంలో వారి వంతు పాత్ర పోషిస్తున్నారు. ఇంతకీ వారు ఎవరో కాదు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ నాయకుడు మూడ్ జయరాం, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ చౌహాన్ కుమారుడు, కూతురు మూడ్ విశ్వామిత్ర చౌహాన్, రోహిత గాంధీ.**



నవభారత్ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో చదువుతున్న మూడ్ విశ్వామిత్ర చౌహాన్, రోహిత గాంధీ ప్రతి రోజు మొక్కలు నాటుతున్నారు. యంగ్ ఇండియా బ్లడ్ డోనర్ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయులు బాలు ఆధ్వర్యంలో డిఆర్డిఏ హాలులో గురుపుజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నవభారత్ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో చదువుతున్న చిన్నారులు మూడ్ విశ్వామిత్ర చౌహాన్ రోహిత గాంధీలను ప్రతిరోజు మొక్కలు నాటుతున్న సందర్బంగా సమాజం పట్ల వారికి ఉన్న మక్కువను గుర్తించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న కొత్తగూడెం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ చిన్నారులను ఘనంగా సన్మానం చేసి దీవెనలు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రకృతి హరిత దీక్ష తీసుకొని ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిన్నారులు ప్రతి ఒక్కరికి ఆదర్శం అని అన్నారు. ఈ చిన్నారుల లాగానే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కాపాడాలి అన్నారు. ప్రకృతి హరితదీక్ష వ్యవస్థాపకులు మొక్కల రాజశేఖర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా బ్లడ్ డోనర్ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయులు బాలు, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ప్రముఖ సమాజ సేవకులు, ప్రకృతి ప్రేమికులు, లయన్ సంగం వెంకటపుల్లయ్య, లయన్స్ క్లబ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ప్రముఖ ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, లయన్స్ క్లబ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లగడపాటి రమేష్, కొత్తగూడెం మున్సిపాలిటి హరితహారం బ్రాండ్ అంబాసిడర్ మొక్కల వెంకయ్య, టివిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్, ఉపాధ్యాయులు, అవార్డు గ్రహితలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# కిన్నెరసాని నీళ్లు 'బురద'మయం

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం: సెప్టెంబర్ 9

కొత్తగూడెం పట్టణ ప్రజలకు తాగునీరు కింద కిన్నెరసాని జలాలు గత 30 రోజులుగా బురదనీరుగానే వస్తున్నాయని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.శనివారం బూడిదగడ్డ బస్తీలో పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్ అధ్యక్షతన జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కామేష్ మాట్లాడుతూ కిన్నెరసాని జలాల విషయమై బీఎస్పి పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే వనమా, మున్సిపల్ పాలకవర్గం,మున్సిపల్ అధికారులు ప్రజల ఆరోగ్యం పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయమై అధికారులు ఎలాంటి చలనం లేకపోవడంతో కిన్నెరసాన్ని నీటిని ముఖ్యమంత్రి కెసిఆర్‌కి పోస్టల్ పార్సిల్ ద్వారా పంపించడం జరిగిందని గుర్తు చేశారు.బురద నీరు వస్తుందని ఒకవైపు ప్రజలు గగ్గోలు పెడుతుంటే కొందరు ఎమ్మెల్యే అనుచరులు అధికారులతో పరిశుభ్రమైన నీరు వస్తుందని చెప్పిస్తున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.పట్టణ ప్రజలకు గత అనేక ఏళ్లుగా సింగరేణి సంస్థ వీధి కుళాయిల ద్వారా



సరఫరా చేసే నీరు స్వచ్ఛంగా,శుభ్రంగా ఉంటుందని గుర్తు చేశారు.కిన్నెరసాని నీటి విషయమై పట్టణంలోని ఏ వార్డులోనైనా బహిరంగ చర్చ జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని,అందుకు ఎమ్మెల్యే వనమా సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల అభివృద్ధికి వందల కోట్ల నిధులతో పనులు ప్రారంభించినట్లు చెప్పుకుంటున్నారని ఇది పూర్తి అవాస్తవమని అన్నారు.అదేవిధంగా పాత కొత్తగూడెంలో నిర్మాణ దశలోనే ఆగిపోయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లపై ఎందుకు దృష్టి సారించడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉందని,అంగరంగ వైభవంగా ప్రగతి మైదానంను తీసుకువచ్చామని చెప్పి నెలలు గడుస్తున్న అభివృద్ధి పనుల పేరుతో కాలయాపన చేస్తున్నారు తప్ప ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు.అదేవిధంగా బైపాస్ రోడ్డు నిర్మాణమని ప్రగల్భాలు పలికారని దానిని సైతం అటకెక్కించారని అన్నారు.సుజాతనగర్ మండలం మొదలుకొని లక్ష్మీదేవిపల్లి మండలం వరకు ఎక్కడ వాహనాల పార్కింగ్‌కు సంబంధించి స్థలం లేదని,కనీసం ఆ సౌకర్యం కల్పించడంలో కూడా ఎమ్మెల్యే వనమా విఫలమయ్యారని దుయ్యబట్టారు.శిలాఫలకాలు లేని శంకుస్థాపనలు చేస్తూ ఏ ఏ అభివృద్ధి పనులకు ఎన్ని నిధులు మంజూరు అయ్యాయో చెప్పే దమ్ము, ధైర్యం ఎమ్మెల్యేకు లేదని అన్నారు.తాను గతంలో సైతం పలుమార్లు బహిరంగ చర్చకు సవాల్ విసిరినట్లు తెలిపారు.కొత్తగూడెం నియోజకవర్గంలోని ఏ గ్రామంలో మంచినీటి సమస్య లేదో నియోజకవర్గ ప్రజలకు తెలియాల్సి ఉందని అన్నారు.ఈ విషయంలో మీడియా సమక్షంలో బీఎస్పి పార్టీ తరఫున తాను బహిరంగ విచారణ చేద్దామని సూచించారు.ప్రతి గ్రామంలో తీవ్ర మంచినీటి సమస్యలు ఉన్నాయని అన్నారు.ఇది పూర్తిగా ఎమ్మెల్యే వైఫల్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు,జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,జిల్లా సహాయ కార్యదర్శి చెనిగారపు నిరంజన్ కుమార్,తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

